# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

# విశాఖపట్నం కేంద్రం

# జాతీయ వార్తలు

తేదీ: 09-01-2026 సమయం : రాత్రి 8గం. 30ని.లు

## ముఖ్యాంశాలు

- మన సంస్కృతి, వారసత్వం, సంప్రదాయాలను పరిరక్షించడంలో భాష ముఖ్య పాత్ర పోషిస్తుందని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పేర్కొన్నారు.
- ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపటి నుండి మూడు రోజుల పాటు గుజరాత్ లో పర్యటించనున్నారు.
- నావికాదళ సిబ్బందిని, మత్స్యకారులను తమ గమ్యస్థానాలకు చేర్చడంలో లైట్ హౌస్ లు కీలకపాత్ర పోషిస్తున్నాయని కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ అన్నారు.
- భారత్, అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చించేందుకు ఇరుదేశాలు కట్టుబడి ఉన్నాయని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.

= = = = = = = = = = = = = = = = = = =

మన సంస్కృతి, వారసత్వం, సంప్రదాయాలను పరిరక్షించడంలో భాష ముఖ్య పాత్ర పోషిస్తుందని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన 3వ అంతర్జాతీయ భారతీయ భాషల సదస్సును ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ, భాషలన్నీ సమాజ సమిష్టి జ్ఞాపకాలను కలిగి ఉంటాయని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో అస్సామీ భాషకు శాస్త్రీయ భాషా హోదా లభించిందని తెలిపారు. రాతి, తాటి ఆకులపై ఉన్న తొలి శాసనాల నుండి నేటి డిజిటల్ స్క్రీన్ల వరకు మానవ పురోగతిలో భాష కీలక మైన పాత్ర కలిగి ఉందని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు.

= = = = = = = = = = = = = = = = = = =

భారత నావికాదళ సిబ్బంది, మత్స్యకారులను సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేర్చడంలో లైట్ హౌస్ లు కీలకపాత్ర పోషిస్తున్నాయని కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జల మార్గాల శాఖా మంత్రి సర్బానంద సోనోవాల్ అన్నారు. విశాఖలో నిర్వహించిన లైట్ హౌస్ ఫెస్టివల్ 3.0లో మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడుతో కలిసి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో 75 లైట్ హౌస్ లను జాతికి అంకితం చేసారన్నారు. ఈ లైట్ హౌస్ లను తీర ప్రాంత సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా మ్యూజియం, థియేటర్స్, లిఫ్ట్, గ్రీనరీ, చిల్డ్రన్ ప్లే ఏరియాతో కలిపి నిర్మించారని కేంద్రమంత్రి వివరిస్తూ...

(వాయిస్…25 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = =

భారతదేశం రక్షణ రంగ ఉత్పత్తిలో స్వావలంబన దిశగా పయనిస్తోందని కేంద్ర రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈరోజు ఉత్తరప్రదేశ్ లక్నోలోని అశోక్ లేలాండ్ ఎలక్ట్రిక్ వెహికల్ (EV) ఫ్యాక్టరీని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం తీసుకున్న అనేక సరళీకృత చర్యల వలన పెట్టుబడిదారులు పెరగడంతో పాటు వ్యాపారంలో నమ్మకం పెరిగిందని అన్నారు. గతంలో ఏటా 46 వేల కోట్ల రూపాయలుగా ఉన్న

రక్షణ ఉత్పత్తి ఇప్పుడు 15 లక్షల కోట్ల రూపాయలకు పెరిగిందన్నారు. రక్షణ రంగంలో ఎగుమతులు కూడా అనేక రెట్లు పెరిగాయని చెప్పారు. గతంలో ఇది ఏటా వెయ్యి కోట్ల రూపాయలుగా ఉండేదని, ఇప్పుడు దాదాపు 25 వేల కోట్ల రూపాయలకు చేరిందని తెలిపారు. 2029-30 నాటికి ఇది 50 వేల కోట్ల రూపాయలు దాటుతుందని రాజ్‌నాథ్ సింగ్ ఆశాభావం వ్యక్తం చేస్తూ...

(వాయిస్…30 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = =

నేటి సాంకేతికత, పని పద్ధతులకు అనుగుణంగా ప్రసార రంగంలో సంస్కరణలను ప్రవేశపెట్టవలసిన అవసరం ఉందని కేంద్ర సమాచార, ప్రసార శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈ సంస్కరణలు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని పేర్కొన్నారు. ఈరోజు DD న్యూస్‌లో కంటెంట్ క్రియేటర్స్ కార్నర్ అనే కొత్త ప్లాట్‌ఫామ్‌ను కేంద్రమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రసార భారతి చూపిన ఈ చొరవ దేశ ఆరెంజ్ ఏకానమి విస్తరణకు సహాయపడుతుందని అన్నారు. క్రియేటర్స్ కార్నర్ సోమవారం నుండి శుక్రవారం వరకు సాయంత్రం 7 గంటలకు DD న్యూస్‌లో ప్రసారం అవుతుంది. వార్తలు, సంస్కృతి, ప్రయాణం, ఆరోగ్యం, విద్య, పర్యావరణం, వినోదం వంటి వివిధ ఇతివృత్తాలపై క్రియేటర్స్ 10 నిమిషాల హై డెఫినిషన్ కంటెంట్‌ను సమర్పించవచ్చు.

= = = = = = = = = = = = = = = = = = =

విరామం

= = = = = = = = = = = = = = = = = = =

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపటి నుండి మూడు రోజుల పాటు గుజరాత్ లో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా రేపు సాయంత్రం సోమనాథ్ చేరుకుని ఓంకార మంత్ర జపంలో పాల్గొంటారు. సోమనాథ్ ఆలయంలో జరిగే డ్రోన్ ప్రదర్శనను కూడా నరేంద్రమోదీ వీక్షిస్తారు. సోమనాథ్ ఆలయాన్ని కాపాడేందుకు తమ ప్రాణాలను అర్పించిన యోధుల గౌరవార్థం ఆదివారం నిర్వహించే ఉత్సవ ఊరేగింపు శౌర్య యాత్రలో ప్రధానమంత్రి పాల్గొంటారు. అలాగే.. సోమనాథ్ ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజలో పాల్గొన్న అనంతరం సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ సందర్భంగా జరిగే ప్రజా కార్యక్రమంలో పాల్గొంటారు. మరుసటి రోజు కచ్, సౌరాష్ట్ర ప్రాంతానికి సంబంధించిన వైబ్రంట్ గుజరాత్ ప్రాంతీయ సమావేశంలో పాల్గొనడానికి ప్రధానమంత్రి రాజ్‌కోట్‌కు వెళతారు. అక్కడ ప్రజలను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగిస్తారు. అనంతరం రాజ్‌కోట్ నుండి అహ్మదాబాద్‌కు చేరుకొని అక్కడ మెట్రో రెండవ దశ పనులను ప్రారంభిస్తారు.

= = = = = = = = = = = = = = = = = = =

దేశాన్ని ఉగ్రవాదం నుండి రక్షించేందుకు నేషనల్ ఐఇడి డేటా మేనేజ్‌మెంట్ సిస్టమ్ NIDMS ఒక ముఖ్యమైన మైలురాయి అని కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా అన్నారు. ఈరోజు ఢిల్లీలో నేషనల్ ఐఇడి డేటా మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఎన్ఐడిఎంఎస్)ను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సరైన సమయంలో, సరైన స్థలంలో, ఖచ్చితమైన సమాచారాన్ని అందించడానికి ఇది చాలా ప్రభావవంతమైన మార్గం అవుతుందని ఆయన పేర్కొన్నారు. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (NSG) అభివృద్ధి చేసిన NIDMS అనేది ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ పరికరాలకు సంబంధించిన డేటాను క్రమబద్ధంగా సేకరించడం, సంకలనం చేయడం, వ్యాప్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్న సురక్షితమైన జాతీయ స్థాయి డిజిటల్ ప్లాట్‌ఫామ్ అని అమిత్ షా పేర్కొన్నారు. ఇది దేశ అంతర్గత భద్రతా నిర్మాణాన్ని బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుందని మంత్రి తెలియజేస్తూ...

(వాయిస్…30 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = =

భారత్, అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చించేందుకు ఇరుదేశాలు కట్టుబడి ఉన్నాయని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. న్యూఢిల్లీలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమతుల్య, పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందానికి రావడానికి ఇరుపక్షాలు అనేకసార్లు చర్చలు జరిపాయని తెలిపారు. గత సంవత్సరంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఎనిమిది సందర్భాలలో ఫోన్‌లో మాట్లాడుకున్నారని, విస్తృత భాగస్వామ్యంలోని వివిధ అంశాలపై చర్చించారని రణధీర్ జైస్వాల్ వివరిస్తూ...

(వాయిస్…25 సెకన్లు)

====================

బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం కేంద్రీకృతమై ఉందని భారత వాతావరణ విభాగం(ఐఎండి) తెలిపింది. ఇది వాయువ్య దిశగా కదులుతూ రేపు మధ్యాహ్నం ఉత్తర శ్రీలంక ట్రింకోమలీ - జాఫ్నా మధ్య తీరం దాటే అవకాశం ఉందని పేర్కొంది. వాయుగుండం ప్రభావంతో దేశంలోని పలు ప్రాంతాలలో భారీ వర్షాలు, బలమైన గాలులు, ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

====================
====================